ChimataMusic.com
Patha Patala Parnasala

# దాసోహం.. దాసోహం.. దాసోహం

చిత్రం: పెళ్ళిచూపులు (1983)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం : కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

దాసోహం.. దాసోహం.. దాసోహం

దాసోహం.. దాసోహం.. దాసోహం

మల్లెలాంటి మనసుకు.. మనసులోని చలువకు.. చలువలోని చెలిమికి.. దాసోహం

మల్లెలాంటి మనసుకు.. మనసులోని చలువకు.. చలువలోని చెలిమికి.. దాసోహం

ChimataMusic.com
Patha Patala Parnasala

దాసోహం.. దాసోహం.. దాసోహం

దాసోహం.. దాసోహం.. దాసోహం

వెల్లువంటి మనిషికి.. మనిషిలోని దుడుకుకు.. దుడుకులోని ప్రేమకు.. దాసోహం

వెల్లువంటి మనిషికి.. మనిషిలోని దుడుకుకు.. దుడుకులోని ప్రేమకు.. దాసోహం

దాసోహం.. దాసోహం.. దాసోహం

దాసోహం.. దాసోహం.. దాసోహం

చరణం 1:

నేల పరిచింది పూలబాట నీ నడకకు

గాలి పాడింది స్వాగతాలు నీ రాకకు

నేల పరిచింది పూలబాట నీ నడకకు

గాలి పాడింది స్వాగతాలు నీ రాకకు

ఎదురు వచ్చింది నీ చూపు నా తోడుకు
ఎదురు వచ్చింది నీ చూపు నా తోడుకు

కలిసి నడిచింది.. కబురులాడింది.. కడకు చేర్చింది నీ నీడకు

మల్లెలాంటి మనసుకు.. మనసులోని చలువకు.. చలువలోని చెలిమికి.. దాసోహం
వెల్లువంటి మనిషికి.. మనిషిలోని దుడుకుకు.. దుడుకులోని ప్రేమకు.. దాసోహం
దాసోహం.. దాసోహం.. దాసోహం
దాసోహం.. దాసోహం.. దాసోహం

<u>చరణం 2:</u>

నడక నేర్పింది నీ పిలుపే నా కాళ్ళకి
పలుకు నేర్పింది నీ పేరే నా పెదవికి

నడక నేర్పింది నీ పిలుపే నా కాళ్ళకి
పలుకు నేర్పింది నీ పేరే నా పెదవికి

ChimataMusic.com
Patha Patala Parnasala

తలుపు తెరిచింది నీ రూపే నా మనసుకి
తలుపు తెరిచింది నీ రూపే నా మనసుకి

అడుగు పెట్టింది.. దీపమెట్టింది.. దేవతయ్యింది నా ఇంటికి

వెల్లువంటి మనిషికి.. మనిషిలోని దుడుకుకు.. దుడుకులోని ప్రేమకు.. దాసోహం
మల్లెలాంటి మనసుకు.. మనసులోని చలువకు.. చలువలోని చెలిమికి.. దాసోహం
దాసోహం.. దాసోహం.. దాసోహం
దాసోహం.. దాసోహం.. దాసోహం